నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం
27 నవంబర్
2025

నగర సమస్యలపై త్వరలో నగరపాలక సంస్థను ముట్టడిస్తాం

జిల్లాకు నల్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి శూన్యం

బిఆర్ఎస్ పార్టీ నగరశాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్

కరీంనగర్, నవంబర్ 26(నినాదం) : నగర ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై త్వరలోనే నగరపాలక సంస్థ కార్యాలయాన్ని నగర ప్రజలు, బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ముట్టడించ నున్నామని, బిఆర్ఎస్ పార్టీ నగరశాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్.అన్నారు. మంకమ్మతోట 37వ డివిజన్ మీకోసం, నగర బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ,.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నగరపాలక సంస్థను, నరక పాలక సంస్థగా మార్చిందన్నారు.జనవరి మాసంలో పాలకవర్గ ముగిసిందని.పపాలకవర్గ%శీ% ముగిసిన తొమ్మిది మాసాల్లో.. కరీంనగర్ నగరాన్ని ప్రభుత్వం చీకటిమయం చేసిందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం గడిచిన 20% పనులు కూడా పూర్తి చేయలేదనీ ప్రజా సమస్యలపై స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్ తో పాటు బిఆర్ఎస్ శ్రేణుల మందరం కలిసి జిల్లా కలెక్టర్ కు మున్సిపల్ కమిషనర్ కు ప్రభుత్వానికి ఎన్నోసార్లు ఎన్నో వినతి పత్రాలు సమర్పించామని, అయినా ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నగర ప్రజలు వీధి కుక్కలు , కోతుల బెడదతో బిక్కుబిక్కుమంటు జీవనం గడుపుతున్నారని.. కనీసం వీటి సమస్య అయినా తీర్చవలసిందిగా ఎన్నో మార్లు వినతి పత్రాలు అందించామని.. వాటి సమస్యను కూడా పరిష్కారం చేయలేని చేతగాని ప్రభుత్వమని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సుమారు 135 కోట్ల రూపాయలు సీఎం అస్యూరెన్స్ నిధుల ద్వారా పనులను చేపట్టి సుమారు 65 కోట్ల రూపాయల కు టెండర్లు పిలిచి పనులను చేశామని.. మా ప్రభుత్వ హయాంలో చేసిన పనులు తప్ప ఇప్పటివరకు ఒక్క రూపాయి పని కూడా చేయలేదన్నారు. రోడ్లపై గుంతలు తవ్వి ఎక్కడికి అక్కడ వదిలిపెట్టారని తద్వారా ప్రజలు దుమ్ము ధూళితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సీఎం అస్యూరెన్స్ నిధుల పనులైన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కరీంనగర్ జిల్లాకు నలుగురు మంత్రులు ఉన్నారని.. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోనే ప్రధాన నగరపాలక సంస్థగా కరీంనగర్ ఉందని.. ఈ నగరాన్ని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.

నగరపాలక సంస్థ పరిధిలోని ప్రధాన రోడ్లు ధ్వంసం అయితే ఆ రోడ్లపై కనీసం తట్టెడు మట్టి పోసే స్థితిలో ప్రభుత్వం లేదని ఎద్దేవా చేశారు. మా ప్రభుత్వం హయాంలో లోయర్ మానేరు నదిలో డెడ్ స్టోరేజ్ లో నీరు ఉన్నప్పటికీ.. నగర ప్రజలకు ప్రతిరోజు మంచినీటిని అందించామని.. కానీ ప్రస్తుతం ఎల్ఎండిలో 24 టీఎంసీల నీరున్నాకూడా ప్రతిరోజు మంచినీటిని ప్రజలకు అందించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. నగరపాలక సంస్థలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు. లక్షల్లో జీతాలు తీసుకుంటూ.. పనులు మాత్రం చేయడం లేదని ఆరోపించారు. ఇక నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు ముడుపులు ముట్టనిదే ఏ పని చేయడం లేదని తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్ , బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ , బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గం మైనార్టీ యూత్ అధ్యక్షులు నవాజ్ , పార్టీ 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ , 37వ డివిజన్ అధ్యక్షులు ఆరె రవి గౌడ్ , 14వ డివిజన్ అధ్యక్షులు ఎడబోయిన శ్రీనివాసరెడ్డి , 29వ డివిజన్ అధ్యక్షులు జెల్లోజీ శ్రీనివాస్ , గూడెల్లి రాజ్ కుమార్ , నారదాసు వసంతరావు , నాగుల కిరణ్ కుమార్ గౌడ్ , ఒడ్నాల రాజు , సత్తినేని శ్రీనివాస్ , అనుమల్ల ఉమాశంకర్ ,మేచినేని పవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతి ఎన్నికల్లో బహుజనులకు అన్యాయం

జాతీయ బి.సి జాతీయ కోఆర్డినేటర్ స్వామీవివేక్ పటేల్

పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 26 (నినాదం) : గ్రామపంచాయతి ఎన్నికలకు ఎన్నికల్లో రిజర్వేషన్ల కేటాయింపులో బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందని బిసి జాతీయ సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఆకులస్వామీ వివేక్ పటేల్ మండిపడ్డారు. బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో సామాజిక బి.సి ఉద్యమకారుడు కోమటిపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆకుల స్వామీవివేక్ పటేల్ మాట్లాడుతూ,42శాతం నుండి 22శాతానికి తగ్గించడమే కాకుండా, 17శాతం కూడా అమలు చేయడంలేదని ఆరోపించారు. 12,728 స్థానాలకుగానూ బిసిలకు కేవలం 2,178 స్థానాలు మాత్రమే కేటాయించి దాదాపు 2,500 స్థానాలను బిసిలకు దక్కకుండా చేశారని ఆగ్రహ వ్యక్తంచేశారు. ఎస్సి, ఎస్టి రిజర్వేషన్ల కంటే కూడా బిసిలకు తక్కువ కేటాయింపు జరపడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల పట్ల చూపెడుతున్న కపటప్రేమ బహిర్గతం అయ్యిందన్న ఆయన, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి కొంకటి శ్రీనివాస్, బిసి సంఘర్షణ సమితి నాయకులు బూర్ల ధనుంజయనేత,జిల్లా కోఆర్డినేటర్ నాగులమల్యాల చారి, సామాజిక బిసి ఉద్యమకారుడు భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడు అయితు కుటుంబానికి వాసవి క్లబ్ ఆర్థిక చేయూత..

జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం) : జమ్మికుంట పట్టణం లోని కొత్తపల్లికి చెందిన అయితు రమేష్ బాబు (ముల్క నూర్ పాల డీలర్) సోమవారం గుండెపోటుతో మృతి చెందగా బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన వాసవి క్లబ్ సభ్యులు. వాసవి క్లబ్ లో సభ్యత్వం కలిగిన రమేష్ సోమవారం గుండెపోటుతో మృతి చెందాగా ఆ విషయాన్ని వాసవి క్లబ్ జమ్మికుంట వార రీజన్ ఇంచార్జ్ పవిత్రం శ్రీనివాస్ ఇల్లెందుల కిషోర్ లకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ తక్షణ ఆర్థిక సహాయం కింద జిల్లా వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్. జమ్మికుంట వాసవి క్లబ్ సభ్యులు చేతుల మీదుగా 25000. ఇరవై ఐదు వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రమేష్ కుటుంబానికి వాసవి క్లబ్ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సంవత్సరమే ప్రారంభం చేసిన వాసవి క్లబ్ కుటుంబ సభ్యులలో ఎవరైనా పేద ఆర్యవైశ్యులు చనిపోతే వారి దహన సంస్కారాలకు 25 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ ఐపిసి తంగళ్ళపల్లి రాజ భాస్కర్ జిల్లా ఆఫీసర్ గంప సురేందర్ వీణవంక జెర్సీ రామిడి శ్రీనివాస్ క్లబ్ సభ్యులు అయితు శ్రీనివాస్ అల్లాడి వీరన్న సత్యనారాయణ పాల్గొన్నారు. ఆర్థిక సాహాయం అందజేసిన ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ కి సెంథిల్ కుమార్ కి వాసవి క్లబ్ జమ్మికుంట తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్

కరీంనగర్, నవంబర్ 26(నినాదం) : బీసీ రిజర్వేషన్ లు అమలు చేసి ఎన్నికలకు వెళ్తామని ప్రగల్భాలు పలికి చివరికి బీసీలను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ సర్కార్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్.అన్నారు. యువజన సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో బీసీ సంఘాల నాయకులు కళ్ళకి గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీ నిలబెట్టుకోకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం సరికాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు.గత సంవత్సర కాలంగా తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీసీలని నమ్మించి మోసం చేసిందని ఆ పార్టీకి రాబోవు రోజుల్లో బీసీలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసీ పెద్ది శ్రీధర్ రాజ్ మాట్లాడుతూ జీవో నెంబర్ 46 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసే వరకు ఎన్నికలని వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని కోరారు.42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధిని నిరూపించు కోవాలని పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం చేసిన తప్పులను ఈ ప్రభుతం చేయవద్దని కోరారు.ఉన్న రిజర్వేషన్లను తగ్గిస్తే ప్రభుత్వం పై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో రవీంద్ర చారి,ఉమ మహేశ్వర్,నారాల శ్రీకాంత్,దిలీప్,కిశోర్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయకపోతే ఉద్యమాలు తప్పవు

సింగరేణిలో లేబర్ కోడ్ల రద్దు డిమాండ్ చేసిన యూనియన్ నాయకులు

గోదావరిఖని నవంబరు 26 (నినాదం): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి ఆర్జీ1 జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ఏఐటియుసి, ఐఎన్టీయుసి, సిఐటియు, టిబిజికెఎస్ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.కార్మిక హక్కులను కాపాడే 29 చట్టాలను యథావిధిగా అమలు చేయాలని, కార్మికులపై భారంగా మారుతున్న లేబర్ కోడ్లు కార్మిక వ్యతిరేకమని నేతలు కొరిమి రాజ్‌కుమార్, ఎం.శ్రీనివాస్, టి.రాజిరెడ్డి, వడ్డెపల్లి శంకర్ విమర్శించారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని సంఘాలను ఒకేచోట చేర్చి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తున్నామని హెచ్చరించారు.ధర్నా అనంతరం జీఎంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆరెల్లి పోషం, మాదన మహేష్, రంగు శ్రీను, సదానందం, మెండె శ్రీనివాస్, ఆరెపెల్లి రాజమొగిలి, చెలకలపల్లి శ్రీనివాస్, చల్లా రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిసి రిజర్వేషన్లపై అన్యాయం చేసిన సర్కార్

జీవో9 రద్దుచేయడం అన్యాయం

బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బి.సి సంఘాలు

పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్26(నినాదం) : స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా బిసిలకు 42శాతం రిజర్వేషను ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే మాట తప్పిందని బి.సి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ దాసరి ఉషా ఆరోపించారు. బుధవారం పెద్దపల్లి బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉషా మాట్లాడు తూ,బిసిలకు రాజ్యాంగపరంగా దక్కాల్సిన 42శాతం రిజర్వేషన్ల కోసం పార్టీలతో సంబంధం లేకుండా మద్దతు లభించిందన్నారు. అయినా న్యాయపర చిక్కులను సాకుగా చూపుతూ బిసి రిజర్వేషన్లను అగ్రవర్ణాలు ఆపుతున్నాయని మండిపడ్డారు.జీవో9 రద్దు చేసి,కొత్త జీవోను ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ కుటిలనీతికి అద్దం పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.42శాతం రిజర్వేషన్లు జనాభాపరంగా బిసిలకు హక్కుగా దక్కాల్సినవని,అవి పాలకులు వేసే బిక్షంకాదని స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రతీ బిసి తీవ్రంగా ప్రతిఘటించాలని ఉషా పిలుపు నిచ్చారు.ప్రతీ ఇంటినుండి ఒక బిసియోధుడు బయటకు వచ్చి సత్తాచాటలని ఆమె కోరారు.ఈ నిరసనలో వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్, వైస్ చైర్మన్ కొండి సతీష్, కన్వీనర్లు సలేంద్ర కొమురయ్య, భూమేష్, ఆసరి రాజయ్య యాదవ్, కన్న రమేష్ గౌడ్,తోట రాజ్ కుమార్, భూమయ్య, కొండయ్య,అలువాల రాజేందర్,కలవేన రాజేందర్,అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశీయ ఉత్పత్తులను, మేకిన్ ఇండియాను ప్రోత్సహించండి

దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం మన చేతుల్లోనే ఉంది

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్....

జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం) : ఆత్మ నిర్భర భారత్ జిల్లా కార్యశాల సభాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విదేశీ ఉత్పత్తులకు బదులుగా దేశీయ ఉత్పత్తులను, మేకిన్ ఇండియా ను ప్రోత్సహించినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని , స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బిజెపి కౌన్సిలర్ నెంబర్ గుగ్గిళ్ళ రమేష్ అన్నారు. ఆత్మ నిర్వర్ భారత్ సంకల్ప అభియాన్ , ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ ప్రోగ్రాం మంగళవారం జమ్మికుంట పట్టణంలో వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్ మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో భారత దేశం మేక్ ఇన్ ఇండియా , ఆత్మ నిర్భర్ భారత్ దిశగా అడుగులు వేసిందన్నారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించి, స్థానిక పరిశ్రమలకు మద్దతు అందించడానికి మోడీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. స్వదేశీ అవగాహన కార్యక్రమాలను నిర్వహించి , ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులు కొనుగోలు చేసేలా చూడాలని కోరారు. మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తుల వాడకం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, తద్వారా భారత్ అభివృద్ధి చెంది ఇతర దేశాలపై ఆధారపడకుండా ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ ఇది కేవలం ఒక నినాదం కాదు మన దేశాన్ని స్వయం సమృద్ధి వైపు నడిపించే ఒక మంత్రం అని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుతో స్వదేశీ ఓ ప్రజా ఉద్యమంగా మారిందన్నారు. సెప్టెంబర్ 25న దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రారంభమైన ఈ స్వదేశీ ప్రచార ఉద్యమం డిసెంబర్ 25 న భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పాయి జయంతి వరకు కొనసాగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్, ఆత్మనిర్భర భారత్ కో కన్వీనర్లు గుజ్జ శ్రీనివాస రావు, సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రంగు భాస్కరాచారి, నరసింహారాజు, స్టేట్ కౌన్సిలర్ నెంబర్ పుప్పాల రఘు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట పట్టణ , మండల అధ్యక్షులు కొలకాని రాజు, సంపెల్లి సంపత్ రావు, గణేష్, రాజ్ కుమార్, విజయ్, షీలా జయ ప్రకాష్, కొండ్ల పాపయ్య జిల్లాలోని అన్ని మండల అధ్యక్షలు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నారాయణునికి ప్రీతికరం "మార్గశిర మాసం"

ప్రతిరోజూ పండుగే!

ఈ నెలలోనే ధనుర్మాసం మొదలు

నినాదం. ధర్మపురి ప్రతినిధి : మృగశిర నక్షత్రంతో కూడిన పూర్ణిమ రావడంతో ఈ మాసానికి మార్గశిరమని పేరు. మార్గశిర మాసాన్ని 'మార్గశీర్షం' అని కూడా వ్యవహరిస్తారు. శీర్షం అంటే అగ్రభాగం అని అర్థం. మాసాల్లోకెల్లా అగ్రగణ్యమ్కెనది కాబట్టి మార్గశిరానికి ఈ పేరు వచ్చింది. 'మాసానాం మార్గశీర్షోహం' అని సాక్షాత్తు శ్రీ కృష్ణుడే భగవద్గీతలో వివరించారు. ఈ జగత్తులోని అన్నింట్లో తాను ప్రకటితమైనప్పటికీ కొన్నింట్లో తన స్వరూపం స్పష్టంగా తెలుస్తుందనీ, అలాంటి కొన్నింట్లో పక్షులలో గరుత్మంతునిగా , జంతువులలో సింహం గా, మాసాలలో తానే మార్గశిరమాసం అని అర్జునునికి కృష్ణపరమాత్మ విభూతి యోగంలో చెప్పారు. హేమంత ఋతువులో వచ్చే మాసం ఆధ్యాత్మికంగా చాలా ప్రసిద్ధమైనది.ప్రకృతిలో సౌందర్యాన్ని, శాంతిని పెంచుతూ ఎంతో ఆహ్లాద వాతావరణాన్ని అందిస్తుంది. ఈ నెలలో చేసే ఏ ఆరాధన పూర్వక హెూమమైనా, అభిషేకమైనా ఎలాంటి దైవకార్యం అయినా దానిని స్వయంగా తానే స్వీకరిస్తానని శ్రీ కృష్ణ పరమాత్ముడు గీతలో పేర్కొన్నారు. శ్రీమన్నారాయణుడి ఆరాధనతోపాటూ పలు పర్వదినాల సమాహారం ఈ మార్గశిర మాసం. శ్రీ మహావిష్ణువుకు ఎంతో ప్రీతికరమైన ఈ మాసంలో చేసే లక్ష్మీపూజలూ, ఉండే ఉపవాసాలతో సకల శుభాలు కలుగుతాయని శాస్త్రాలు పురాణాలు చెబుతున్నాయి . శ్రేష్ఠమైన ఈ మాసంలో కార్తికేయుడు, కాలభైరవుడు, దత్తాత్రేయుడుతోపాటూ భగవద్గీత కూడా ఈ భూలోకంలో అవతరించడం విశేషం ఈ మాసంలో వచ్చే షష్ఠిని స్కంద/ సుబ్రహ్మణ్య షష్ఠి అంటారు. శివపార్వతుల కుమారుడైన సుబ్రహ్మణ్యుడు తారకాసుర సంహారం కోసం అవతరించిన దినమే సుబ్రహ్మణ్యషష్ఠి. అలాగే మార్గశిర శుద్ధ అష్టమిని కాలభైరవ అష్టమి అని అంటారు. ఈశ్వరుడు కాలస్వరూపంగా ప్రకటితమైన అవతారం కాలభైరవుడు. కాశీపట్టణానికి క్షేత్రపాలకుడిగా ఉంటూ అక్కడ మరణించిన భక్తుల పాపపుణ్యాలు స్వయంగా లెక్కిస్తుంటాడని శివ పురాణం చెబుతోంది.. ఈ నెలలో వచ్చే త్రయోదశినాడు... ద్రౌపది హనుమంతుడి వ్రతాన్ని చేసిందని పురాణాలు శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ వ్రతాన్ని వేదవ్యాసుడు ధర్మరాజుకు చెబితే... ధర్మరాజు ద్రౌపది చేత ఆ వ్రతం చేయించాడట. ఈ వ్రతాన్నిప్రతి ఏటా ఆచరిస్తూ 13 ఏళ్లపాటు చేస్తే ఆయురారోగ్యాలతోపాటూ, సకల శుభాలూ కలుగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.. "ఆరోగ్యం భాస్కరాదిచ్చేత్ " అని ఈ నెలలో సూర్యుడిని మిత్ర పేరుతో ఆరాధించాలని శుక్ల సప్తమి రోజున సూర్యారాధన చేయడం వలన ఆరోగ్యం బాగుంటుందని పండితులు చెబుతున్నారు.



అదేవిధంగా మార్గశిర పౌర్ణమిని దత్తజయంతి సందర్భంగా త్రిమూర్తుల ఏక రూపం లో దత్తాత్రేయున్ని భక్తులు పూజిస్తారు.

ధనుర్మాసం మొదలు..

దక్షిణాయనానికి చివర, ఉత్తరాయనానికి ముందుండే ధనుర్మాసం కూడా ఈ మాసంలోనే ఆరంభం అవుతుంది. ధనుర్మాసం అంటే దివ్య ప్రార్థనకు అనువైన మాసం అని అర్థం. ధనుర్మాసం నెలలోనే సూర్యుడు ధనురాశిలోకి ప్రవేశిస్తాడు. ఆ కాలమంతా ధనుర్మాసంగా భావిస్తారు. వైష్ణవులకు ధనుర్మాసం అత్యంత ముఖ్యమైన సందర్భం. వైష్ణవాలయాలను దర్శించేందుకు, నారాయణుడిని అర్చించుకునేందుకు ఈ మాసం ప్రధానమైనది సూర్యుడు ధనుస్సు నుంచి మకర రాశిలోకి ప్రవేశం వరకూ అంటే... భోగి వరకూ ఈ ధనుర్మాసం కొనసాగుతుంది. ఈ మాసంలో ఆండాళ్ పూజ, తిరుప్పావై పఠనం, గోదా కల్యాణం మొదలైనవాటికి అధిక ప్రాధాన్యం ఉంటుంది. పలు వైష్ణవ ఆలయాల్లో తిరుప్పావై పఠనం చేస్తారు. ఈ నెలలో సాధారణంగా విష్ణు ఆలయాల్లో స్వామికి అర్చన చేసి ఆ ప్రసాదాన్ని భక్తులకు ప్రసాదంగా ప్రత్యేకంగా పంచుతారు. అలా పంచడాన్ని బాలభోగం అంటారు. మార్గశిర పౌర్ణమి తర్వాత వచ్చే పాడ్యమి నుంచి ధనుర్మాస వతాన్ని చేసుకోవడం కూడా ఓ సంప్రదాయంగా వస్తోంది.

వైకుంఠ ఏకాదశి...

ఏడాదిలో వచ్చే ఇరవైనాలుగు ఏకాదశి తిథుల్లో ప్రతిదీ పవిత్రమైనదైనా.. వీటన్నింటిల్లో వైకుంఠ ఏకాదశి మాత్రం ఉండదు. ఎందుకంటే అన్ని ఏకాదశుల్నీ చంద్రమానం ప్రకారం గణిస్తే... వాటికి భిన్నంగా వైకుంఠ ఏకాదశిని సౌరమానం ప్రకారం గణిస్తారు. సూర్యుడు ఉత్తరాయనానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే ముక్కోటి ఏకాదశి అంటారు. 'వైకుంఠ ఏకాదశి', 'ముక్కోటి ఏకాదశి', 'స్వర్గద్వార ఏకాదశి', 'మోక్ష ఏకాదశి' అంటూ పిలిచే ఈ ఏకాదశి రోజునే శ్రీమహావిష్ణువు కొలువై ఉన్న వైకుంఠం లోని వాకిళ్లు తెరుచుకుంటా యని పురాణాలు పేర్కొంటున్నాయి. దక్షిణాయనంలో యోగనిద్రలోకి వెళ్లిన నారాయణుడు కార్తిక శుద్ధ ఏకాదశిరోజున మేల్కొంటాడు. అలా మేల్కొన్న స్వామి దర్శించుకునేందుకు ముక్కోటి దేవతలూ మార్గశిర మాసంలో వచ్చే ఏకాదశి రోజున వైకుంఠానికి చేరుకుంటారని అందుకే దీన్ని ముక్కోటి ఏకాదశి గా భావిస్తారు ఈ రోజున ఉత్తర ద్వారం గుండా శ్రీమన్నారాయణుడిని దర్శించుకుంటే స్వర్గలోకప్రాప్తి కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.. మార్గశిర శుద్ధ ఏకాదశి నాడు భగవద్గీత ఈ లోకానికి అందినట్లు చెబుతారు. ఎన్నో ప్రత్యేకతలున్న ఈ మాసంలో మహావిష్ణువును భక్తిశ్రద్ధలతో పూజిస్తే... ఆయురారోగ్యాలతోపాటూ సిరిసంపదలూ కలుగుతాయని భక్తుల నమ్మకం. చంద్రుడు మనః కారకుడు.. జాతకంలో చంద్రుడు అనుకూలంగా లేకపోతే మానసిక స్థితి సరైనమార్గంలో ఉండదు. అందుకే చంద్రుడు అనుకూలించే కాలంలో చేసే దైవారాధన మనోధైర్యాన్ని పెంచుతుందని జ్యోతిష్య శాస్త్ర పండితులు చెబుతున్నారు. జ్యోతిష్య శాస్త్ర ప్రకారం చంద్రుని కి ఉచ్ఛ స్థానం వృషభ రాశి, మృగశిర నక్షత్రం వృషభరాశి కి చెందినది కావున, చంద్రుని సంపూర్ణ అనుగ్రహం ఉండి దైవ కార్యాలని చేసే కొద్దీ చేయాలనిపించే మంచి ఆలోచనలు కలుగుతాయి.

ధర్మపురిలో..

ధనుర్మాసంలో ప్రత్యేక పూజలు నవనారసింహ క్షేత్రాలలో ధర్మపురి ఆలయం ఒకటి. బ్రహ్మ,విష్ణు, మహేశ్వర త్రిమూర్తి స్వరూపాలు విరాజిల్లుతున్న ధర్మపురి తీర్థమూ క్షేత్రమూ రెండు. సాలగ్రామ శిలగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వయంభువుగా వెలసిన క్షేత్రం. ధనుర్మాసం డిసెంబర్ 16 వ తేదీ నుండి ప్రారంభం కానుందని , 30 వ తేదీన ముక్కోటి ఏకాదశి పర్వదినం ఉత్తర ద్వార దర్శనం చేసుకోవాలని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అర్చకులు సంస్కృతాంధ్ర పండితులు శ్రీమాన్ నేరెల్ల శ్రీనివాసాచార్యులు "నినాదం " కు తెలియజేశారు. ధనుర్మాస విశిష్టత గురించి వివరించారు. తొలి రోజు పెరుమాళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి 30 పాశురాలను విపించడం విశేషం. 9 రోజు "తూమాణి మాడైత్తు" అనే పాశురము 16 వరోజు "నాయహ " పాశురము , 27 వరోజున కూడోత్సవం చేసి పాయసం , పొంగలి, పులిహెూర వంటి నివేదన చేయడం ఆగమశాస్త్ర పద్ధతి. "శిత్తుం శిరదాదై " పాశురము రోజున గోదా కళ్యాణం చేయడం సకల శుభాలను కలిగిస్తుంది. గోదాదేవి శ్రీవిలుపుత్తూరులో తులసి వనంలో జన్మించినది.

"గాం విందతి ఇతి గోదా" అని గో సంబంధమైన అన్నిటినీ అమ్మ కలిగింపజేస్తుంది. భక్తులు ఈ ధనుర్మాసం దీక్షను అవలంబించి శ్రీ ల

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రక్రియ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని అధికార యంత్రాంగం సర్వం సన్నద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో 27వ తేదీ నుండి ప్రారంభం కానున్న మొదటి విడత నామినేషన్లు ప్రక్రియ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, రెండు, మూడు దశల్లో ఎన్నికలు నిర్వహణ, శాంతిభద్రతలు తదితర అంశాలపై ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 12 మండలాల్లో మూడు దశలుగా ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 12 మండలాల పరిధిలో 248 గ్రామపంచాయతీలో 2012 వార్డులు ఉన్నాయని ఆయన తెలిపారు. మూడు దశల్లో నామినేషన్ ప్రక్రియ స్వీకరణకు 77 క్లస్టర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి దశలో గణపురం, కొత్తపల్లిగోరి, రేగొండ, మొగుళ్లపల్లి మండలాల్లోని 82 గ్రామ పంచాయతీల పరిధిలోని 712 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 2వ దశలో చిట్యాల, టేకుమట్ల, భూపాలపల్లి, పలిమెల మండలాల పరిధిలోని 85 గ్రామ పంచాయతీలలోని 694 గ్రామ పంచాయతీలకు, 3వ దశలో మల్హార్ రావు, మహదేవపూర్, మహా ముత్తారం, కాటారం మండలాలలోని 81 గ్రామ పంచాయతీలలోని 696 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి విడత డిసెంబర్ 11 వతేదీ, 2వ విడత 14వ తేదీన, 3వ విడత 17 వతేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 302147 మంది ఓటర్లున్నారని, వారిలో పురుషులు 147388 మంది, మహిళలు 154744 మంది, ఇతరులు 15 మంది ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 77 క్లస్టర్లుగా విభజించామని, 2523 మంది పిఓలు, 3059 మంది ఓపిఓలు, 92 మంది స్టేజి 1 రిటర్నింగ్ అధికారులు, 278 మంది స్టేజి 2 రిటర్నింగ్ అధికారులు, ఏఆర్వోలు 93 మంది, జోనల్ ఆఫీసర్స్ 42 మంది, ఎఫ్ఎస్టీ 40 విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో 27వ తేదీ నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని, నామినేషన్లు స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. 2102 బ్యాలెట్ బాక్సులు అవసరం కాగా 20 శాతం రిజర్వుడ్ తో 2523 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు ఆయన వివరించారు. నామినేషన్ల ప్రక్రియ ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని మొదటి విడతలో ఈ నెల 27 నుంచి 29 తేదీ వరకు మూడు రోజులు పాటు నామినేషన్లు స్వీకరణ జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు చేసేందుకు ఎఫ్ ఎస్టీ, ఎస్ఎస్టి, ఎంసిసి టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రచారాలకు సంబంధించిన అన్నిటిని తొలగించి 24, 48, 72 గంటల నివేదిక రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఎంపీడీవోలు ధ్రువీకరణతో నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ప్రజలు పిర్యాదు చేసేందుకు వీలుగా కలెక్టరేట్ నందు 24 గంటలు పనిచేసేలా 9030632608 సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ మాట్లాడుతూ ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డివిజన్ కు ఒకటి అలాగే 12 మండలాలలో బందోబస్తు పర్యవేక్షణకు ప్రత్యేక టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 70 రూట్లుగా విభజించి పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య పోలింగ్ మెటీరియల్ తరలింపు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు సెన్సిటివ్, క్రిటికల్, నార్మల్ పోలింగ్ కేంద్రాలుగా విభజించి పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 312 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అలాగే 30 సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించి అదనపు పోలీస్ బలగాలతో పటిష్ట పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమాలు అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించాలని ఆయన తెలిపారు. ఏదేని ఉల్లంఘన జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ పార్టీలు, ప్రజలు జిల్లా యంత్రంగం సలహాలు, సూచనలు పాటించాలని, ప్రచారాలకు అవసరమైన అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఏదైనా ఉల్లంఘన జరిగితే 24 గంటలు పని చేసేలా ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ రూము 8712658178 నెంబర్ కు కాల్ చేయాలని అన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు గురికాకుండా నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, డిపిఆర్ఓ శ్రీనివాస్, అడిషనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ మొదటి విడత నామినేషన్ల ప్రక్రియకు సర్వం సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 26 (నినాదం): గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు మొదటి విడత నామినేషన్లకు సంబంధించి నోటిఫికేషన్ జారి చేసి గురువారం ఉదయం10.30 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా వనపర్తి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డి.సునీత రెడ్డి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఆర్.ఓ కేంద్రాల్లో ఎన్నికల నోటీస్ విడుదల చేసి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేసి ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టడం జరిగిందన్నారు.రిజర్వేషన్లకు సంబంధించిన వివరాలు ఇప్పటికే టి. పోల్ లో అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఎన్నికలు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎఫ్.ఎస్.టి, సర్వెలియన్ స్టాటిస్టిక్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా 4 చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ చేయించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇవ్వడం జరిగిందని, మరోసారి శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.గురువారం ఉదయం జిల్లాలో మొదటి విడతలో నిర్వహించాల్సిన 5 మండలాలకు సంబంధించిన 87 గ్రామ పంచాయితీలు, 780 వార్డులకు గాను 30 క్లస్టర్లలో రిటర్నింగ్ అధికారి కార్యాలయాలను ఏర్పాటు చేసి ఉదయం10.00 కు నోటిఫికేషన్ విడుదల చేసి10.30 నుండి 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరుగుతుందన్నారు.జిల్లా ఎస్పీ డి.సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్ భీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిపిఓ తరుణ్ చక్రవర్తి,డీఎస్పీ వెంకటేశ్వర రావు, డి.ఎల్.పి.ఓ రఘునాథ్ రెడ్డి, ఎస్.హెచ్.ఓ లు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో భారతరత్నకు ఘన నివాళులు

- అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

మునుగోడు నవంబర్ 26 (నినాదం): మండల కేంద్రంలోని, అంబేద్కర్ చౌరస్తాలు, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో, భారత రాజ్యంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా పెరుమాళ్ల ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, విభిన్న సంస్కృతులు జాతులు భాషలు ప్రాంతాలు కలిగిన భారతదేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించి అనేక అసమానతలు రూపుమాపడానికి కృషిచేసిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని, అన్నారు. అలాగే భారతదేశంలో ఎలాంటి వివక్షతకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయి అంటే అది రాజ్యాంగం గొప్పతనమేనని తెలిపారు. అతి పెద్ద ప్రజాస్వామ్యం గల భారతదేశంలో మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, తెలియజేశారు. అందరిని సమానంగా చూడాలి, సమాన అవకాశాలివ్వాలి,ఎవరికయినా ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఎవరైనా రాజకీయాల్లోకి వచ్చి అధికారం పొందవచ్చని అన్నారు. కొన్ని కొన్ని దేశాల్లో రాజ్యాంగం ఆధారంగా,కొన్ని దేశాల్లో మతాల ఆధారంగా,పాలించబడుతున్నయని రాజ్యాంగ ఫలాలు ప్రతి భారతీయుడికి అందిననాడే డాక్టర్ అంబేద్కర్ కు నిజమయిన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమములో, పెరుమాళ్ల ప్రమోద్ కుమార్,గోలి రామదాసు, రెడ్డిమల్ల యాదగిరి, పెరుమాల్ల ప్రతాప్, బొల్లు సైదులు, నీరుడు సైదులు, బసనగర ముత్యాలు, గంగుల కృష్ణయ్య, గోలి శ్రీనివాస్, ముచ్చపోతుల శ్రావణ్, దుర్గాప్రసాద్, బసనగర రాము, అద్దంకి అంజయ్య, ముచ్చపోతుల పవన్ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ ఎన్నికల విధుల కేటాయింపులో అవకతవకలు

- గౌరారం గోపాల్

కొడంగల్, నవంబర్, 26(నినాదం): స్థానిక సంస్థల (సర్పంచుల) ఎన్నికల్లో భాగంగా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొమ్రాస్పేట్ మండల ఉపాధ్యాయులకు విధుల కేటాయింపులో అవకతవకలు జరిగాయని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు గౌరారం గోపాల్ ఆరోపించారు. ఒకే పాఠశాల నుంచి 11మంది ఉపాధ్యాయులని ఒకే విడత ఎన్నికల్లో స్టేజ్ వన్ ఎన్నికల విధుల్లో తీసుకోవడం జరిగిందన్నారు. ఈ ప్రభావం విద్యార్థుల చదువుల పైన కూడా ఉంటుందని తెలియజేశారు. కాబట్టి మండలంలోని అన్ని పాఠశాలల్లో అనుభవం కలిగిన ఉపాధ్యాయులని తీసుకుంటే ఇటు విద్యార్థులకు నష్టం జరగకుండా, అటు అనుభవం కలిగిన ఉపాధ్యాయులకు న్యాయం చేసినట్లు అవుతుందని, ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల అధికారి ఎంపీడీవో వెంకన్న గౌడ్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లేష్, శివరాజ్ పాల్గొన్నారు.

పిల్లలు చదువులతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలి

పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : పిల్లలు చదువులతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని అప్పుడే మంచి భావి పౌరులుగా దేశానికి సేవలు అందిస్తారని, తల్లిదండ్రులకు, దేశానికి మంచి సేవలు అందించాలని, విద్య అభివృద్ధి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం గచ్చిబౌలి స్టేడియంలో బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ శేరిలింగంపల్లి మండలం వారి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్- 2025 నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంఈఓ వెంకటయ్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ శేరిలింగంపల్లి మండలం వారి ఆధ్వర్యంలో క్రీడా మహోత్సవం (స్పోర్ట్స్ మీట్) నిర్వహించడం చాలా అభినందించదగ్గ విషయం అని అన్నారు. టగ్ ఆఫ్ వార్, త్రో బాల్, ఖో,ఖో, క్రికెట్, రన్నింగ్ వంటి ఆటలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పిల్లలు చదువలతో పాటు, ఆటలు చాలా కీలకమని, పిల్లలలో దాగిన సృజనాత్మకతను బయటకు తీయడానికి ఎంతగానో తొడపడుతుందని అన్నారు. పిల్లలకు చదువుతో పాటు క్రీడలు ఎంతగానో ముఖ్యమని, క్రీడలతో శారీరక శ్రమతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణారెడ్డి

మునుగోడు నవంబర్ 26 (నినాదం) : మునుగోడు మండలం. కిష్టాపురం గ్రామానికి చెందిన, జాజుల వెంకటయ్య కుమారుడు సాయికుమార్ గౌడ్ -నిరీష ల వివాహ వేడుక యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం లోని రెక్కల సత్తిరెడ్డి గార్డెన్లో వివాహ వేడుక జరగక, ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణారెడ్డి.

ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం

చింతపల్లి ,నవంబర్ 26 (నినాదం) : మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 76 రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎక్స్ రోడ్ వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యువజన సంఘ అధ్యక్షుడు ఎర్ర వెంకటయ్య, ఎర్ర జగన్, చెట్టుపల్లి రాములు, ఏనుగుల వెంకటయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా శ్రీ శ్రీదేవి

భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

మిర్యాలగూడ నవంబర్ 26 (నినాదం): పట్టణంలోని పెద్ద బజారు నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రోజున శ్రీ శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 33 వ వార్షిక కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వామివారికి తెల్లవారుజామున సుప్రభాత సేవ, అభిషేకము, మామిడి తోరణం, అలంకరణ, బాలభోగం, పల్లకి సేవ ధూప దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అనంతరం ఆలయ అర్చకులు పురాణం రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. కళ్యాణ అనంతరం ఆశీర్వచనం తీర్థ గోష్టి, అన్నప్రసాద వితరణ, పవళింపు సేవతో స్వామివారి కల్యాణ ముగింపు వేడుక కనుల పండుగగా జరిగినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రంగయ్య, గొళ్ళ రంగయ్య తెలిపారు.

అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం

కొడంగల్, నవంబర్, 26 (నినాదం): బొంరాస్ పేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇంచార్జ్ కాశయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగం ఆవశ్యకత, రాజ్యాంగ విలువలు, హక్కులు విద్యార్థుల కు వివరించారు. ప్రపంచంలో అతిపెద్దదైన లిఖిత రాజ్యాంగమని, 448 ఆర్టికల్ ,12 షెడ్యూల్స్, 25 భాగాలు లతో ఉన్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగానికి పీఠిక ఆత్మవంటిదని విద్యార్థుల చేత పీఠికను ప్రతిజ్ఞ చేయించడం జరిగింది సోషల్ ఉపాధ్యాయులు బాకారం మల్లయ్య, శివరాజ్ , ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

నెహ్రూ ఆలోచనా విధానమే..

దేశాభివృద్ధికి మూలం

మువ్వా రామారావు

మిర్యాలగూడ నవంబర్ 26(నినాదం): నెహ్రూ ఆలోచన విధానమే దేశానికి మార్గదర్శమని ఈ దేశంలో డ్యాముల నిర్మించడం దగ్గర నుండి ఐఐటి స్థాపించడం వరకు నెహ్రూ విధానాలు ఎంతో మంచి ఫలితాలను సాధించగలిగాయని ఎంతో దూరదర్శితో నెహ్రూ విదేశాంగ విధానాన్ని రూపొందించాలని జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ మువ్వ రామారావు అన్నారు. 14 నవంబర్ నెహ్రూ జయంతి నుండి1949 నవంబర్ 26న రాజ్యాంగ ఆమోదించిన దినాన్ని పురస్కరించుకొని బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన నెహ్రూ ఆలోచన విధానం శాస్త్రీయ దృక్పథం అనే అంశం మీద పాఠశాల విద్యార్థుల నిర్వహించిన వ్యాసరచన పోటీలలో రాజ్యాంగ దినోత్సవం స్ఫూర్తిలో గ్రంథాలయ రీడర్స్‌కు నిర్వహించిన రాజ్యాంగ అమలు తీరు , ఎదురవుతున్న సవాళ్లు అనే అంశం మీద పెట్టిన వ్యాసరచన వక్తృత పోటీల బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. సామాజిక వేత్త డాక్టర్ రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి ఒక్క విద్యార్థి క్షుణ్ణంగా చదవాలని రాజ్యాంగాన్ని అవపాసన పట్టినప్పుడే హక్కులు విధులు బాధ్యతలు తెలుసుకుంటామని భారత రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు భారత రాజ్యాంగ పుస్తకాలను అందించారు. మరో గ్రంథాల ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకుండా శాస్త్రీయ ధోరణిలో ఆలోచించి భవిష్యత్ కు బాటలు వేయాలని అన్నారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులు కన్సోలేషన్ విభాగంలో వరుసగా సాయి రక్షిత ఆఫీసా శివాని అఖిల, మొదటి బహుమతి దేహశ్రీ రెండవ బహుమతులు మహేందర్ చంద్రిక మూడో బహుమతి ఆయేషా సిద్ధికి స్పందన జయదీప్, ఉపన్యాస పోటీలలో తేజస్విని అఖిలాష్ రెడ్డి శివాని తదితర పాఠశాల చెందిన విద్యార్థులు గెలుచుకున్నారు. గ్రంథాలయ విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి డాక్టర్ రాజు, చేతుల మీదుగా భారత రాజ్యాంగ పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ లైబ్రేరియన్ శ్యామ్ సుందర్ ప్రసాద్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కందుకూరి సుదర్శన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే కొండల్ రెడ్డి, భారత్ బచావో జిల్లా అధ్యక్షులు ఉదయ కిరణ్మయి, సుధాకర్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన

నూతన ఎస్పీ సునిత రెడ్డి

జిల్లా న్యాయ పోలీసు వ్యవస్థల సమన్వయంపై చర్చ

శాంతి భద్రతల బలోపేతానికి సంయుక్త చర్యలపై దృష్టి

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 26 (నినాదం): జిల్లా పోలీసు అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సునిత రెడ్డి బుధవారం జిల్లా ప్రథమ న్యాయస్థానంలో అధికారికంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్.సునిత ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ, నేర నివారణ చర్యలు, కోర్టు, పోలీసు విభాగాల పరస్పర సహకారం, ప్రజా సమస్యల పరిష్కారానికి సంయుక్తంగా తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు విపులంగా చర్చించారు. జిల్లా శాంతి, న్యాయ వ్యవస్థ మరింత సమర్థవంతంగా ముందుకు సాగేందుకు న్యాయ, పోలీసు విభాగాల కోర్టు ఆదేశాల అమలులో ఖచ్చితత్వం, పరస్పర సమన్వయాన్ని బలోపేతం చేయాలని అభిప్రాయపడ్డారు.వనపర్తి జిల్లా అభ్యున్నతి, శాంతి, సమాధానాల పరిరక్షణ దిశగా న్యాయ, పోలీసు వ్యవస్థల మధ్య సమన్వయం మరింత బలపడేందుకు పరస్పర నిబద్ధతను వ్యక్తం చేశారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

గురువారం, తెలంగాణ
27 నవంబర్
2025

10 వార్డులలో ఒక్కటి కూడా బిసి లకు ఇవ్వలేదు

- ముఖ్యమంత్రి సొంత మండలం కొడంగల్ లో పరిస్థితి

- టేకులకోడ్, పాటుమీది పల్లె లో ఇదీ పరిస్థితి

– –బిసి లకు తీరని అన్యాయం అంటున్న బిసి సంఘాల నాయకులు

కొడంగల్, నవంబర్, 26(నినాదం): గ్రామంలో 10 వార్డు లు ఉండగా ఒక్కటి అంటే ఒక్క వార్డు కూడా బీసి లకు కేటాయించలేదు. ఇది ఎక్కడో కాదు. రాష్ట్ర ముఖ్యమంత్రి సొంతనియోజక వర్గం కొడంగల్ మండలంలో చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించే సొంత నియోజకవర్గం కొడంగల్ మండలం టేకులకోడ్,పాటిమీది పల్లి గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే....నిన్న విడదల చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ లలో కొడంగల్ మండలం లోని టేకులకోడ్ గ్రామంలో 10 వార్డు లు ఉండగా ఒక్క వార్డు కూడా బిసి లకు కేటాయించలేదు. సర్పంచ్ మాత్రం ఎస్సి జనరల్ కు కేటాయించగా గ్రామంలో అధికంగా జనాభా కలిగిన బిసి లకు ఒక్క వార్డు కూడా బిసి లకు కేటాయించకపోవడం పట్ల గ్రామ ప్రజలు ప్రభుత్వ తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు.అదే మండలం లోని పాటిమీది పల్లెలో గ్రామ సర్పంచ్ జనరల్ మహిళకు కేటాయించారు. గ్రామంలో ఎనిమిది వార్డు లు ఉండగా కనీసం ఒక్క వార్డు కూడా బిసి లకు కేటాయించలేదనీ గ్రామ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

బిసి లకు తీరని అన్యాయం
–బిసి సంఘాల నాయకులు

ప్రతి గ్రామంలో బిసి ల జనాభా అధికంగా ఉండడం సహజమే.దేశజనాభా లో కూడా బిసి ల జనాభా అధికంగా ఉంది. అటువంటి బిసి లకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత మండలం కొడంగల్ లోని టేకుల కోడ్, పాటిమీది పల్లి గ్రామాల్లో సర్పంచ్ స్థానాలు దక్కకపోగా, కనీసం ఒక్కవార్డు కూడా బిసి లకు కేటాయించకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ముఖ్యమంత్రి సొంత మండలంలో నే బిసి రిజర్వేషన్ల లో తప్పిదాలు జరిగాయంటే రాష్ట్రమంతటా ఇంకెన్ని తప్పిదాలు జరిగాయోనని బిసిసంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, సీనియర్ న్యాయవాది బోయిని వెంకటయ్య, తాలుకా అధ్యక్షుడు మన్నె బస్వరాజ యాదవ్ అన్నారు.

ప్రజ్ఞశ్రీని ఆశీర్వదించిన పాక్ చైర్మన్ ఇప్ప మొండయ్య

మల్లూర్ నవంబర్ 26 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్లూర్ మండలం కేంద్రం తాడిచర్ల గ్రామంలో మాసనవేని లత మహేష్‌కుమార్తె ప్రజ్ఞ శ్రీ పాప కర్ణ వేదన సందర్భంగా మన పాక్ చైర్మన్ ఇప్ప మొండయ్య, పెద్దతుండ్ల మాజీ గ్రామ అధ్యక్షుడు జక్కులవెంకటస్వామి, సభ్యుడి రమణారెడ్డి, రాపెల్లి కుమార్ ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించారు.

ప్రభుత్వం పేదల భూములు లాక్కోవడం సరైనది కాదు

-గ్రామాలలో గ్రామసభ నిర్వహించి రైతుల అభిప్రాయం తీసుకోవాలి

-సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్

చేవెళ్ళ నవంబర్ 26(నినాదం): పేదల భూములు లక్కోవడం హెయా మైన చర్య అని సిపిఎం చేవెళ్ళ డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు.. చేవెళ్ళ నియోజక వర్గం షాబాద్ మండల పరిధిలోని రేగడి దోస్వాడ, తాళ్లపల్లి, మక్తగూడ, ఎంకమ్మ గూడ గ్రామాల లో సర్వేనెంబర్102లో వందల ఎకరాల భూమి లాక్కోవడం సరైనది కాదు దీనిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు.. పేదలు బడుగు బలహీనవర్గాలు గత 1954 సంవత్సరం నుంచి ఆ భూములలో సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు ఆ భూమిని ప్రభుత్వం లాక్కోవాలని చూస్తే సిపిఎం పార్టీ రైతులకు అండగా ఉంటుందని వారి తరపున పోరాటం నిర్వహిస్తామని అన్నారు ఒకవేళ ప్రభుత్వం భూమి తీసుకోవాలనుకుంటే గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలి అలాంటివి ఏమి నిర్వహించకుండా రైతుల వద్ద బలవంతపు భూసేకరణ చేయడం సరైనది కాదు. రైతులు భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉంటే 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించి తీసుకోవాలి గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే 2013 భూ సేకరణ చట్టాన్ని తీసుకువచ్చారని కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం దానికి భిన్నంగా రైతుల వద్ద బలవంతపు భూసేకరణ చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది పేద రైతులతో కలిసి ఉద్యమం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

భారత రాజ్యాంగమే ప్రజాస్వామ్యానికి పునాదులు..

-బిజెపి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం..

చేవెళ్ల నవంబర్ 26 (నినాదం): భారత రాజ్యాంగము ప్రజాస్వామ్య పునాదులని భారత రాజ్యాంగంప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని ముందుకు నడిఎ స్తున్న పవిత్ర గ్రంధం భారత రాజ్యాంగం అని బీజేపీ చేవెళ్ల మునిసిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి. బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్ గుప్తా, జిల్లా యువ నాయకుడు మలగారి డాక్టర్ వైభవ్ రెడ్డి తెలిపారు..ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని ముందుకు నడిపిస్తున్న పవిత్ర గ్రంధం భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు పురస్కరించుకొని చేవెళ్ళ పట్టణ కేంద్రంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకి ప్రాణం పోసిన రాజ్యాంగ ముసాయిదా చేపట్టిన చారిత్రాత్మక దినం, జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత శ్రీ అంబెద్కర్ గారిని స్మరించుకుంటూ వారికి ఘన నివాళి అర్పిస్తూన్నాంఅన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం, ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అవడంలో సందేహం లేదని స్పష్టం చేశారు.భారతదేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే అని తెలిపారు.. అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ గొప్ప మేధావి అని అన్నారు.రాజ్యాంగం అమలులోకి వచ్చి 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభసందర్భంలో రాజ్యాంగ నిర్మాతలైన బిఆర్ అంబేద్కర్, న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణులు, స్వాతంత్ర సమరయోధుల సేవలను స్మరించుకోవడం మన కర్తవ్యం చెప్పారు.. ఈ దేశంలో భారత రాజ్యాంగం ఆమోదించబడి 75 సంవత్సరాల భారత రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు చెదానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.భారత రాజ్యాంగం ఎంతో గొప్పది అని 140 కోట్ల జనాభాకు ప్రజాస్వామ్యం అందించింది అని భిన్నత్వంలో ఏకత్వం మన రాజ్యాంగం. ప్రాథమిక హక్కులు, లౌకిక వాదం మనకు రాజ్యాంగం నుంచి కల్పించబడ్డాయి. మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు ఆదర్శమన్నారు. పౌరుల కోసం ఎన్నో హక్కులు కల్పించింది. అన్ని మతాలను ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం ఉన్న మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వం, ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్యస్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగందే కీలక పాత్ర పోషస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్, అశోక్ , తదితరులు పాల్గొన్నారు..

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 26 (నినాదం)
వనపర్తి పట్టణంలోని 3 వ వార్డుకు చెందిన సయ్యద్ బద్రుద్దిన్ ఆకస్మికంగా మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ మంత్రి వెంట సమద్ పాషా, ఇమ్రాన్, అరీఫ్, జమీల్, ఫజల్, నసీం ఖాన్, ముద్దసర్, సాదిక్, మాజిద్, నావాజ్, తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రావు

మల్లూర్ నవంబర్ 26 (నినాదం): ఆన్ సాన్ పల్లి గ్రామ వాస్తవ్యులు సెలవోజు శ్రీలత–రవీందర్ కుమార్తె సుష్మ– ప్రదీప్ చారి వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన మలహార్రా వు మండల బిఆర్ఎస్ మాజీ జడ్పిటిసి గోనె శ్రీనివాస్ రావు, మంథని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్, ఆన్ సాన్ పల్లి గ్రామ ప్రజలు,నాయకులు,. కార్యకర్తలు,తదితరులు పాల్గొనడం జరిగింది.

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు..

ఖానాపురంలో కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో
నకోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ

కోదాడ/అనంతగిరి,(నినాదం): మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యం విక్రయించాలని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు.ఖానాపురం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ప్రభుత్వం సూచించిన ప్రమాణాలు కచ్చితంగా పాటించి వరి ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హిమబిందు సంబంధిత అధికారులు ఉన్నారు.

మహిళలు స్వశక్తితో ఆర్థిక స్వాలంబన సాధించాలి
కొలను హనుమంత రెడ్డి

కుత్బుల్లాపూర్, నవంబర్ 26 (నినాదం) : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ నిర్వాహకులు జగద్గిరిగుట్ట డివిజన్ వాసులు ఉమ ఏర్పాటు చేసుకున్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంతరెడ్డి గాజులరామారం సర్కిల్ కమీషనర్ మల్లా రెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఉప కమిషనర్ మల్లారెడ్డి మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కోళ్లను హనుమంత రెడ్డి మాట్లాడుతూ మొదట క్యాంటీన్ నిర్వాహకులు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు తమ సొంత వ్యాపారాలను ప్రారంభించి, ఆర్థికంగా ఎదగాలని, మహిళలు ఆర్థిక స్వాలంబన పొందే విధంగా ప్రోత్సహించడం ఈ పథకం ముఖ్య లక్ష్యం అన్నారు. మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం, స్వయం సహాయక బృందాలను ప్రోత్సహించడం, మహిళల స్వయం సమృద్ధి కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక పథకాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఒకటని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సోమన్నా గారి శ్రీధర్ రెడ్డి, గణేష్, రవీందర్, శ్రీనివాస్ చారి , కయ్యుమ్, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు
– చైల్డ్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి.

మల్లూర్ నవంబర్ 26 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి మల్లేశ్వరి సూచన మేరకు డి హెచ్ ఈ డబ్ల్యూ, బి ఆర్ బి, సఖి విభాగాల సమన్వయంతో వల్లెంకుంట ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని గుర్రం తిరుపతితెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆపదలో ఉన్న బాల బాలికలను రక్షించడం కొరకుమరియు ప్రభుత్వం కల్పించిన టోల్ ఫ్రీ నెంబర్లు 1098,181,1930, అవగాహనకార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. నేటి బాలలే రేపటి పౌరులుగా నవసమాజ నిర్మాణానికి నాంది కావాలని కోరుతూ "బాలల చదువు భవిష్యత్తుకు వెలుగు" కావున ఏ విద్యార్థిని విద్యార్థి బడిని మధ్యలోనే ఆపివేయకూడదనితెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో డి హెచ్ ఈ డబ్ల్యూ అనూష, సఖి మాధవి,ప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు అని గుర్రం తిరుపతి తెలియజేశారు.

జవహర్‌నగర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత
కాప్రా ఎమ్మార్వో బైరెడ్డి రాజేష్.

జవహర్ నగర్, నవంబర్ 26 (నినాదం): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేస్తే సహించేది లేదని ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమని కాప్రా తాసిల్దార్ బైరెడ్డి రాజేష్ హెచ్చరించారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ సర్వే నెంబర్లలో వెలసిన అక్రమ కట్టడాలను భారీ బందోబస్తు మధ్య ఎమ్మార్వో రాజేష్ ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 376, 377, 293,202, 203/1, 710, 421, 812,ల లో గల అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ జవహర్ నగర్ లో కబ్జాదారులు ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తే ఇకపై ఉపేక్షించబోమని వారి మీద పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలను అమాయక ప్రజలకు నోటరీలపై అంటగడుతున్న అక్రమార్కుల మాటలు నమ్మి పేద ప్రజలు మోసపోవద్దని సూచించారు. తెలంగాణ ప్రభుత్వము అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తుందని దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన సాకేత్ నగర్

వికారాబాద్, నవంబర్ 26 (నినాదం): వికారాబాద్ పట్టణంలోని సాకేత్ నగర్ కాలనీ భక్తి తరంగాలతో నిండిపోయింది. అయ్యప్ప మాలధారణలో భాగంగా గౌరీశంకర్ వరుసగా 18వ సంవత్సరాన్ని పూర్తి చేసుకోవడంతో ప్రత్యేక పూజలు, ఆచారాలు, అభిషేకాలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నప్పటి నుంచి అయ్యప్ప భక్తిరంగంలో నిబద్ధతతో కొనసాగుతున్న గౌరీశంకర్, 18 ఏళ్ల భక్తి ప్రయాణాన్ని గుర్తుగా ఈ ఏడాది కొబ్బరి చెట్టు మంత్రముద్రకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపరి, పరంపరగా జరుగే 18 మెట్ల దీక్ష ప్రక్రియలో భాగంగా, 18 మెట్లపై జ్యోతులు వెలిగించి స్వామివారికి అభిషేకాలు చేశారు. అఘమర్షణం, దహన నైవేద్యం, హారతి వంటి శాస్త్రోక్త పూజలు నిర్వహించడంతో అక్కడ ప్రాంతమంతా స్వామి శరణం అయ్యప్ప నినాదాలతో మారుమోగింది. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ప్రజలు తమ కుటుంబాలతో కలిసి హాజరై స్వామి దర్శనం పొందారు. అయ్యప్ప దీక్షదారులు నల్ల వస్త్రాలతో, మాలధారులు స్వామి నామస్మరణతో ప్రాంతాన్ని భక్తిమయంగా మార్చారు. పెద్దలు, యువకులు, పిల్లలు అందరూ స్వామి భజనలు, నామసంకీర్తనలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరై గౌరీశంకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అయ్యప్ప భక్తిలో 18 ఏళ్ల సేవ అనేది గొప్ప విషయం అని ప్రశంసించారు. వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్, జిల్లా నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్లు కూడ ఈ వేడుకలో పాల్గొన్నారు. భక్తులందరికీ ప్రసాదం, అన్నదానం ఏర్పాటు చేయగా, వందలాది మంది పాల్గొని స్వామి కృప పొందారు. కాలనీలో సంపూర్ణ భక్తి శ్రద్ధతో కూడిన వాతావరణం నెలకొంది.అయ్యప్ప భక్తులు ప్రతి ఏడాది ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వికారాబాద్ పట్టణంలో భక్తి పరంపరగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

-తుల్జా భవాని పండుగలో
మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నినాదం)
పెద్దమందడి మండలం బలిజపల్లిఏర్రగట్టు తండాకు చెందిన చంద్రు నాయక్, శంకర్ నాయక్ ఇంటి దగ్గర బుధవారంతుల్జా భవాని పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులురాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆయన వేడుకున్నారు.మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్గ్రామ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ పానుగంటిరాజు, గట్టు భాస్కర్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో పోలీస్ కళాబృందం ప్రదర్శన

వెల్గటూర్, (నినాదం న్యూస్): మండలంలోని కుమ్మరి పల్లి ఆదర్శ పాఠశాలలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ కళా బృందం విద్యార్థుల్లో చట్టాల పై అవగాహన కల్పించేందుకు సాంస్కృతిక ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,చట్టాలపై అవగాహన పెంచుకోవాలని,షి టీమ్స్, డయల్ 100 ఆవశ్యకతను వివరించారు.విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా,బంగారు భవిష్యత్ ను నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్,పోలీస్ కళా బృందం సభ్యులు, ఉపాధ్యాయుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కట్టుకున్న భర్తను హతమార్చిన భార్య

మల్లాపూర్, నవంబర్ 26 (నినాదం) : కట్టుకున్న భర్తను గొంతు కోసి హతమార్చిన ఘటన మల్లాపూర్ మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. మల్లాపూర్ ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం పల్లికొండ మల్లయ్య (55) ను కట్టుకున్న భార్య పల్లికొండ రాజు (50) గొంతు కోసి హత్య చేసిందని అన్నారు. గత కొంతకాలంగా మృతుడు పల్లికొండ మల్లయ్య కు అతని భార్య పల్లికొండ రాజు కు వ్యవసాయ భూమి సాగు విషయంలో గొడవలు జరుగుతున్నాయని తెలిపారు. గొడవల కారణంగానే బుధవారం ఉదయం 10 గం.సమయంలో పదునైన కత్తితో గొంతు కోసి హత్య చేసి ఉంటుందని తెలిపారు. కొత్త దాంరాజ్ పల్లి గ్రామ పంచాయతీ ఆఫీసర్ మారంపల్లి దేవయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్లాపూర్ ఎస్సై రాజు తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా
కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

కుత్బుల్లాపూర్, నవంబర్ 26 (నినాదం) : కేంద్ర కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త ఆందోళనలలో భాగంగా జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా వామపక్ష కార్మిక సంఘాలు ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియు సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భావపక్ష కార్మిక సంఘాల నాయకులు ఉమా మహేష్, కీలుకానీ లక్ష్మణ్ అనురాధ లు పాల్గొని కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గంతో పాటు అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను, హక్కులను హరించేందుకు అనాలోచితంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. తమ లాభాలకు ఆటంకంగా ఉన్న కార్మిక చట్టాలను తక్షణం మార్చాలంటూ మోడీ మెడపై కార్పొరేట్లు కత్తి పెట్టారనీ, అందుకే ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న చట్టాలను లేకుండా చేస్తున్నారని విమర్శించారు. అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కేంద్రం తీసుకొచ్చిందని తెలిపారు. ఇది అప్రజాస్వామిక చర్య అని కార్మిక వ్యతిరేక ఈ చర్యను మీడియా పట్టించుకోకపోవటం విచారకరమన్నారు. క్యాజువల్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలి, నియామకాలపై నిషేధాన్ని వెంటనే ఎత్తేయాలని డిమాండ్ చేశారు.
కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 65 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలనీ, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలనీ, రిజర్వేషన్లను కాపాడటానికి ప్రయివేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలకు సామాజిక రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా అధ్యక్షులు స్వామి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, ఐఎఫ్టియు జిల్లా నాయకురాలు పద్మ, అంజయ్య, శ్రీను, కనకయ్య, నరసింహారెడ్డి, మల్లయ్య, కరుణాకర్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పౌరునికి సమాజంలో
గౌరవాన్ని పెంచింది
రాజ్యాంగమే రాజ్యాంగాన్ని పాత్యాంశంగా చేర్చాలి

వికారాబాద్, నవంబర్ 26(నినాదం): ప్రతి పౌరునికి సమాజంలో గౌరవాన్ని పెంచింది రాజ్యాంగమేమని దళిత సంఘాల నాయకులు కొనియాడారు. రాజ్యాంగ దినోత్సవాన్ని వికారాబాద్ పట్టణంలోని ఎన్నేపల్లిలో అంబేద్కర్ విగ్రహం దగ్గర దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ 1949 నవంబర్ 26 నాడు రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించిందని జనవరి 26 1950 అమల్లోకి వచ్చిందని 2015 సంవత్సరంలో విజిట్ నోటిఫికేషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవం గా ప్రకటించిందని వరన్నారు. రాజ్యాంగాన్ని పాత్యాంశంగా చేర్చాలని అప్పుడే విద్యార్థి దశ నుంచి ప్రతి పౌరునికి రాజ్యాంగంపై పూర్తి అవగాహన పెరిగి దేశ శ్రేయస్సు కోసం మానవ విలువల కోసం సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తారని వారన్నారు. రాజ్యాంగ నిర్మాణం వలన దేశం ప్రశాంతంగా ఉన్నదని ఏ దేశంలో లేనటువంటి గణనీయమైన రాజ్యాంగం మన దేశంలోనే ఉండడం గర్వకారణమని వారు కొనియాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 60 దేశాల రాజ్యాంగాలు చదివి భారత దేశ పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని తయారు చేశారని ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగ%శీ% మనదేనని ప్రభుత్వాలకు టీష్యూనిర్దేశం చూసేది రాజ్యాంగమేనని సామాజిక న్యాయ స్వేచ్ఛ సమానత్వం రాజ్యాంగం ద్వారానే అందుబాటులోకి వచ్చాయని వారన్నారు. అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని చదివి రాజ్యాంగ రక్షణ కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి. రాంచందర్, జర్నలిస్ట్ తంగడపల్లి ఆనంద్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఆర్ మహీపాల్